REGD. NO. M. 3152

27-3-53 శుక్రవారం

ESTD: 1930
# జమీన్‌రైతు
THE ZAMIN RYOT. NELLORE.
2 అణాలు

| సంపుటి 25 | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు వెంకట్రామానాయుడు<br>సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 13 |
|---|---|---|

## నెల్లూరు మూలప్పేట ఈశ్వరాలయములో అష్టబంధన కుంభాభిషేక మహోత్సవములు

నెల్లూరు మూలప్పేటలో వేంచేసియుండు శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామివారి దేవస్థానములో శ్రీ స్వామివారికి, శ్రీ భువనేశ్వరి అమ్మవారికి అష్టబంధన మహాకుంభాభిషేకమున్నూ, గోపురముపై నూతన కలశస్థాపనయున్నూ 28-3-53 తేది మొదలు 1-4-53 తేది వరకు జరుపబడును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన

దేవిరెడ్డి నందగోపాలురెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
నెల్లూరు, 25-3-53.

దేవస్థానం ట్రస్టీలు:
యం. వి. సుబ్బరావుపంతులు,
కె. యం. దేవరాజులుగ్రామణి,
వాకచర్ల వీరయ్యశెట్టి.

# నెహ్రూ ప్రకటన.

ఆంధ్రరాష్ట్ర విషయమై భారత ప్రధాని నెహ్రూ 25 తేది పార్లమెంటులో ఒక ప్రకటన గావించారు. ఆ ప్రకటన సారాంశం - 1-10-53 నాటికి ఆంధ్రరాష్ట్ర అవతరణ జరుగుతుంది. తాత్కాలికంగాకూడా మద్రాసులో ఆంధ్రరాజధాని వుండుటకు వీలులేదు. అది ఆంధ్ర భూభాగంలోనే వుండాలి. ఏ పట్టణము అనే నిర్ణయం ఆంధ్రశాసనసభ్యులు చేసుకోవాలె. ఆ నిర్ణయం జూలై ప్రారంభంలోగా కేంద్రానికి తెలియజేయాలె. కొన్ని కార్యాలయాలు మాత్రం కొంతకాలం మద్రాసులో వుండవచ్చు. రాజధాని నిర్ణయంలోగూడా, కేంద్ర ఆర్థిక సహాయం అర్థించే సందర్భంలో, శాసనసభ్యుల నిర్ణయానికి, కేంద్రప్రభుత్వ ఆమోదం వుండాలె.

హైకోర్టు విషయంలో, ఆంధ్రరాష్ట్ర అవతరణ జరిగి, శాసనసభ ప్రదేశం నిర్ణయించుకునే వరకు, ఆంధ్ర, మిగిలిన మద్రాసు రాష్ట్రాలు రెంటికీ ఒకే హైకోర్టు వుంటుంది. హైకోర్టు పరిపాలనకు సంబంధించి కొన్ని నియమాలు పాటించబడవచ్చు.

ఆంధ్రరాష్ట్రానికి శాసనసభ ఒక్కటి మాత్రమే వుంటుంది కౌన్సిల్ వుండదు. ప్రస్తుతం మద్రాసు శాసనసభలో వున్న ఆంధ్ర శాసనసభ్యులతోనే ఆంధ్ర శాసనసభ ఏర్పడుతుంది. అంటే కొత్తఎన్నికలు లేవన్నమాట.

బళ్ళారిజిల్లాలోని ఆదోని, ఆలూరు, రాయదుర్గంతాలూకాలు ఆంధ్రరాష్ట్రంలో చేర్చబడతాయి. బళ్ళారితాలూకాతప్ప, తక్కిన ఆరు తాలూకాలు మైసూరులో కలుస్తాయి. బళ్ళారితాలూకా భావివిషయం తర్వాత ప్రకటిస్తారు.

మైసూరులో కలువబోయే హాస్పేటతాలూకాలోవుండి తెలుగుప్రాంతానికిగూడా వుపయుక్తంకాగల తుంగభద్ర ప్రాజెక్టుపై కేంద్రప్రభుత్వ సహాయంతో ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల సంయుక్త పెత్తనంవుంటుంది క్రొత్త రాష్ట్రమేర్పడేవరకు మద్రాసు ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపని యథాప్రకారం నిర్వహిస్తుండవలెను.

మద్రాసు, మైసూరు, ఆంధ్రసరిహద్దులలోచ్చే తగాదాలను గూర్చి పరిశీలించి నిర్ణయించుటకు, ఆంధ్రరాష్ట్ర అవతరణ అనంతరం ఒక సరిహద్దు నిర్ణాయక సంఘం గాని, సంఘాలు గాని నియమించబడతాయి. ఉద్యోగుల విషయంలో సాధ్యమయినంతవరకు ఆంధ్రరాష్ట్రంలో వున్న వుద్యోగులు అక్కడనే వుంటారు. దీనికి సంబంధించి [illegible] ప్రస్తుత మద్రాసు ప్రభుత్వపు సీనియర్ వుద్యోగుల కమిటీ, కేంద్రంచే నియమింపబడే వున్నతోద్యోగి సలహాతో చేయవలెను.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణం బిల్లు పార్లమెంటు మరుసమావేశంలో ప్రవేశపెట్టబడుతుంది. ఈ లోపుగా దానికి సంబంధించిన శాసనసభల అభిప్రాయాలు తీసుకోబడతాయి. మద్రాసు నగరంలో విద్య, వైద్యం తదితర వసతులు ఆంధ్రులకు మునుపటిలాగే వుండగలవని, యిదివరకే యిచ్చేవారికే వాగ్దానం గావింపబడిందని తెలుపబడింది

# వాంఛూ నివేదిక

ఆంధ్రరాష్ట్ర సమస్యనుగూర్చి విచారించుటకు కేంద్ర ప్రభుత్వంచే నియమింపబడ్డ జస్టిస్ వాంఛూ సమర్పించిన నివేదిక పార్లమెంటులో ప్రకటించబడింది. దాని సారాంశం:—
మూడు మొదలు అయిదు సంవత్సరాలవరకు ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధాని మద్రాసులో వుండనివ్వాల. అది కానప్పుడు తాత్కాలిక రాజధానికి వాల్తేరు - విశాఖపట్నం తగివుంటుంది. శాశ్వత రాజధానికి గుంటూరు కృష్ణానది మధ్య ప్రదేశం తగివుంటుంది. ఇది రాయలసీమవారికి అంగీకారం కానియెడల తిరుపతి పరిసర ప్రదేశం శాశ్వత రాజధానిగా నిర్ణయించవచ్చు.

హైకోర్టు అయిదు మొదలు పది సంవత్సరాలవరకు రెండు రాష్ట్రాలకు వుమ్మడిగా వుండాలి. తెలుగుదేశానికి ఆరుమంది జడ్జీలు, తక్కిన రాష్ట్రానికి అయిదుగురుండి, చీఫ్ జస్టిస్ మాత్రం ఒక్కడుగా నియామకం చేసుకోవచ్చు. యిది అంగీకారం కానట్టయితే తాత్కాలికంగా హైకోర్టును గుంటూరులో నెలకొల్పవచ్చునని సూచించారు.

మద్రాసులోని వెటర్నరీ, కింగ్ ఇన్‌స్టిట్యూట్లలో ఆంధ్రులకు నాటికి 36 స్థానాలు 25 సంవత్సరాలవరకు రిజర్వుచేయాల. మెడిసిన్, ఇంజనీరింగ్ శాస్త్రాలలో, ఆంధ్రదేశములో వున్న కాలేజీలలో స్థానాలు పూర్తిగా ఆంధ్రులతో వుంచుకొని, మిగతవి, పదిహేను సంవత్సరాలవరకు, తక్కిన మద్రాసు రాష్ట్రములోని విద్యాసంస్థలలో పొందవచ్చు హాస్పిటల్సుకు సంబంధించినంతవరకు ఎలాంటి రిజర్వేషన్ వుండకూడదు. వసతియున్నట్టి అవకాశం యివ్వవలెను. పడక ఆంధ్రేతరునికి రిజర్వుచేయబడిందని తెలుగువారికి నిరాకరించడంగాని, అట్లానే తెలుగువారికి రిజర్వుచేయబడిందని ఆంధ్రేతరునికి నిరాకరించడంగాని కూడదు.

ఉద్యోగాల విషయంలో పర్మనెంటు వుద్యోగుల పంపకం జరగాలి. టెంపరరీవారిని తొలగించివేయవచ్చు విభజన వయస్సునుబట్టి జరగాలిగాని, సామర్థ్యమునుబట్టిగాదు. ఆంధ్రరాష్ట్రానికి అవసరమున్న వుద్యోగస్తుల నివ్వవలెను. ఖాళీగావున్న స్థానాలను ఆంధ్రప్రభుత్వం భర్తీచేసుకోవలెను.

మద్యనిషేధాన్ని రద్దుపరచాలి. ఆంధ్రరాష్ట్రానికి 5 కోట్లు లోటుంటుంది. దాన్ని 2½ కోట్లకు తగ్గించుకోవచ్చును. ఆంధ్రరాష్ట్రానికి కేంద్రం కొన్నేళ్ళవరకూ ఏటా 5 కోట్లు సహాయపడవలసివుంటుంది. రాజధాని నిర్మాణానికి 10 కోట్లు సహాయం అవసరంగావచ్చు.

మద్రాసునగరంలోని భవనాలకు ఆంధ్రకు 2,30,40,000 రూపాయలు పరిహారమివ్వాలె. దీన్ని ఆంధ్రభాగానికి వచ్చే అప్పులనుండి మినహాయించాలె. ఆంధ్రభాగానికివచ్చే అప్పు 31,71 వంతులుంటుంది. రాష్ట్రం ఎప్పుడేర్పడ్డా, ఉగాదినాడు ప్రకటించాలని వాంఛూ కోరారు.

## సుందరభవన్

కాఫీ సెక్షన్

★

గొప్ప ప్రారంభదినము 2-4-53 ఉదయం

తామెల్లరు విచ్చేసి, చందన, పుష్ప తాంబూలముసుస్వీకరించి ఆశీర్వదించ ప్రార్థన

ట్రంకురోడ్డు — నెల్లూరు

# 'చంద్రహారం' లో ఎంత బ్రహ్మాండమైన సెట్టు!

వాహినీ స్టూడియోలో చంద్రహారం చిత్రం కోసం ప్రత్యేకంగా ఓ బ్రహ్మాండమైన కోట సెట్ వేశారు. ఇంత గొప్ప సెట్టుని మద్రాసులో ఏ చిత్రం కోసమూ, ఎక్కడా ఎప్పుడూ వెయ్యలేదు. ఈ కోట సెట్టు ఎంత ఆర్టిస్టిక్‌గా, ఎంత మెజస్టిక్‌గా, రూపొందించారో చెప్పలేం అన్నమాట. అతిశయోక్తులు చెప్తున్నామనుకోకండి—'చంద్రహారం' చూస్తే మీకే తెలుస్తుంది. ఆ సెట్స్ ఎంత కళాత్మకంగా వున్నాయి! విజయావారి ఈ చిత్రం కూడా ప్రత్యేక శ్రద్ధాసక్తులతో నిర్మించబడుతోంది. మొన్న వేసిన ఈ బ్రహ్మాండమైన కోట సెట్టులో 500 మంది పైన ఈ సెట్‌లో పనిచేశారు. పెట్టుకున్న 'మల్లార్' ని మరోవిధంగా అర్థం చేసుకున్న వ్యక్తుల్ని చూస్తే జాలిపడాలి కదూ! చెడ్డని మంచిగా చిత్రించి వక్రమార్గాలకు పనిని చెయ్యడం యుక్తం కాదని జర్నలిస్టుల్ని - ప్రొడ్యూసర్ ఎలా అర్థం చేసుకున్నా, అతని పాత్రకుల కన్న మాత్రం మెచ్చుకోక మానరు అని మాకు తెలుసు అనే సానుభూతి

*

## 'దాసి' శతదినోత్సవం

రాజ్యం పిక్చర్సు వారి తొలి సాంఘిక చిత్రం విడుదలయి నేటికి, మొత్తానికి శతదినోత్సవాన్ని విజయవాడలో జరుపుతున్నది. ఈ నెల తేదీన దాసి చిత్రం ప్రారంభమై మూడు నెలలు

*

# సినీనటీనటుల నాటకాలు

చిత్రలోకంలో వచ్చిన ఆర్థిక ఇబ్బంది కారణం అనండి, లేక సినిమా నటీనటుల పురోగమనం అనండి – మన ఫిల్మ్ వ్యక్తులు ఆంధ్రదేశంలోని కొన్ని ముఖ్య నగరాలలో నాటక ప్రదర్శన ఇవ్వడానికి నిర్ణయించుకున్నారు. ఇదంతా పృథ్వీరాజ్ కపూర్ నుంచి మనవాళ్ళు నేర్చుకున్న ఆశయమే అని నేను అనుకుంటున్నా. ఇందులో రామశర్మ, అమర్‌నాథ్, జి. ఎన్. స్వామి, మాధవపెద్ది, టి. జి. కమల మొదలైనవాళ్ళందరూ నటించబోతున్నారు. ఈ నాటకం పేరు "1953". ఈ విధమైన సమష్టి ప్రయత్నాలు జరగడం మన నటీనటుల్లో సమైక్యతనీ సౌహార్దాన్నీ పెంపొందించడానికి మంచి అవకాశం అవుతుంది. కొత్త కొత్త అనుభవాలు కూడా వస్తాయి. ఇలాంటి మంచి పనితో ప్రేక్షకుల మధ్యకి పోయి సన్నిహితులవుతున్న ఈ నటీనటులందరినీ అభినందిద్దాం. జరుగుతుంది. నాటి సమావేశానికి అధ్యక్షులు, దర్శక పితామహులు అయిన హెచ్. యం. రెడ్డి, కార్యదర్శి కుడు యల్. వి. ప్రసాద్, ప్రొడ్యూసర్ రాజ్యం, దర్శకుడు రంగనాథదాసు, హీరో రామారావు, కమెడియన్ రేలంగి, శ్రోత్రియులు చలం, లేడీడాక్టర్ సూర్యకాంతం ఆహ్వానింపబడ్డారు. శతదినోత్సవాలు జరుపుకునే "దాసి" ని నిర్మించిన లక్ష్మీరాజ్యం, త్వరలో మరో నూతన ప్రయత్నం చెయ్యబోతోందని తెలుస్తోంది. శతదినోత్సవ సంబరాలనంతరమైనా రాజ్యం–ఆర్టిస్టుల్నీ, చిన్న ఆర్టిస్టుల్నీ, జర్నలిస్టుల్నీ ఓకంట కనిపెట్టడం మంచిదని చిన్న విజ్ఞప్తి.

——

*

# మంచిని మెచ్చుకోడం చెడ్డను విమర్శించడం గూడా తప్పా?

రాజా ప్రొడక్షన్స్‌వారు లోగడ పుట్టిల్లుని విడుదల చేశారు. కథ అసంతృప్తిగా వుందనీ, ముఖ్యంగా కథాంతం ఘోరంగా వుందనీ, ఆంధ్రదేశ ప్రేక్షకుల్లో విపరీతమైన సంచలనం కలిగింది. ప్రేక్షకులోకానికి వ్యతిరిక్తమయిన ఈ కథాంతాన్ని మార్చడానికి నిర్ణయించుకొని డాక్టర్ రాజారావు మూడురోజులు మళ్లీ షూటింగు జరిపారు. సుశీల భర్త రాఘవరావుని పోలీసులు అరెస్టు చెయ్యలేకపోయారనీ; నాయకి సుశీల పరివర్తనచెంది భర్తని ఆదరిస్తుందనీ; కథని సుఖాంతానికి తీసుకుపోతారనీ చిత్రాంతంలో చూపించారట, ఈ షూటింగ్ అయినభాగాలు సెన్సార్ అయాయి. 3–3–53 తేదీన మూడు గంటలకి, భరణీ స్టూడియోలో, రాజా ప్రొడక్షన్స్‌వారు, రీ షూటెడ్ రీల్సు కలసివున్న 'పుట్టిల్లు' చిత్రాన్ని పత్రికాధిపతులకి చూపించారు. 'ప్రీ' వ్యూలని లోటుపాట్లని సక్యంగా ప్రేక్షకులముందు పెట్టిందనే ఉద్రేకం కొద్దీ — నాడు అంటే మన జమీన్ రైతుకి మర్యాదకన్నా ఆహ్వానాన్నందించలేదు. అందుచేత చిత్రం ఏవిధంగా క్రొత్తమార్పుని సంతరించుకుందో పాఠకులకి చెప్పలేకపోతున్నాను. మంచిని మెచ్చుకోడాన్ని, చెడ్డని వెంటాడడాన్ని విధ్యుక్తధర్మంగా



రోహిణీవారి మూడవ చిత్రానికి బుక్ అయిన తార జానకి తారాపథానికి తోడు శారీరక సౌష్ఠవం గూడా!

# ప్రశ్నోత్తరావళి

అన్నిప్రశ్నలు సినీఎడిటర్, జమీన్‌రైతు, 17 (రూమ్ నెం. 6) నటేశయ్యర్‌రోడ్డు మద్రాసు 17. అనే అడ్రసుకు పంపవలెను. ప్రశ్నలు చిత్రపరిశ్రమకు సంబంధించి, నవ్యమైనవిగా వుండవలెను.

—సం జ. రై.

ఎ. వెంకటేశ్వరరావు　　పెదపాలెం

ప్ర: రాజ్యం పిక్చర్స్ వారి 'దాసి' సాంఘిక చిత్రాన్ని హిందీలోకి తీస్తారని అన్నారే ఎంతవరకూ వచ్చిందండీ?

జ: రాజ్యం అవతి కాలంలోనే స్టుడియో కట్టబోతోందనీ, అందులోనే హిందీ చిత్ర నిర్మాణ ప్రయత్నాలు చేస్తుందనీ ఇక్కడ అనుకుంటున్నారు. దీనిని బట్టి చూస్తే ప్రస్తుతం హిందీలో 'దాసి'ని తియ్యదనీ మరో కొత్త సాంఘికాన్ని త్వరలోనే తెలుగులో ప్రారంభించవచ్చునీ అనుకోవచ్చు.

* * *

ప్ర: యన్. టి. రామారావు 'పిచ్చిపుల్లయ్య' ఎంతవరకూ వచ్చింది? ఆయన దర్శకత్వం మీద మీ అభిప్రాయం ఏమిటి?

జ: రామారావు నిర్మిస్తున్న పిచ్చిపుల్లయ్య ఈమధ్యే 'సెట్సు'కి వెళ్ళింది. దీనికి దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నది. ఇతివరకు అనుకున్నట్లు రామారావు కాదు. తాతినేని సూర్యప్రకాశరావే.

* * *

3 వెంకటచలపతి　　కోవూరు

ప్ర: జమున, జానకి, జగదీశ్వరి – 'జ' అనే అక్షరంతో ప్రారంభమవుతూన్న ఈ ముగ్గురు ఆర్టిస్టులలో ఎవరు ప్రతిభావంతంగా నటించగలరు?

జ: జానకి

* * *

ప్ర: పుట్టిల్లు, పురిటిల్లు – ఈ రెండిటికీ భేదం ఏమిటండి?

జ: పుట్టిల్లు, డాక్టర్ రాజారావు నిర్మించిన చిత్రం. మీరు పుట్టిపెరిగిన జిల్లాలోని మీ యిల్లు పురిటిల్లు.

* * *

ప్ర: 'కోడరికం' చిత్రంలో అన్ని పాట్లు గాలివానా కలిపాయికదా. ప్రతిపాటి ఆగాలివానలో కథానాయికే చిక్కుకోవడం ఆశ్చర్యం గాలేదూ?

జ: కథానాయికని రకరకాల చిక్కుల్లో పెట్టి ప్రేక్షకుల దగ్గరనుంచి సానుభూతిని సంపాదించి, వారి కన్నీళ్ళకోసం ప్రయత్నించడమే పనిగా పెట్టుకున్న నిర్మాతలు, దర్శకులు – కథానాయికని ఎన్నిరకాల కష్టాలకయినా బలిపెట్టినట్లు చూపిస్తారు! వింతగా వుందికదూ?

——




శ్రీ కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయ సహాయార్థం

**5-4-53** సా॥ **6-30** గంటలకు

విద్యాలయ ఆవరణంలో

స్పెషల్ ఆర్కెస్ట్రా – స్పెషల్ లైటింగులతో

# సినిమా నటీనటుల

# అపూర్వ "చౌచౌ" ప్రదర్శనం

**శివరావు:**

ఏకైక హాస్యనట చక్రవర్తి మహాకవి: జాషువాచేత మకర కంకణము తొడిగించుకొన్నారు; ఆంధ్ర చార్లీ చాప్లిన్ బిరుదాంకితుడు: అసమాన ప్రజ్ఞాధురీణుడు అయిన శివరావు పీతాంబరుడై వచ్చి – పాటలుపాడి తన విశేష ప్రతిభచే అశేష ప్రేక్షకులను ఆనందపరవశుల్ని చేయడమేగాక కడుపుబ్బ నవ్విస్తాడు. "దొరరాజు" ఎల్లమందగా, "గుణసుందరి" దైవాధీనంగా, "లైలామజ్నూ" అన్వార్‌గా, "సంక్రాంతి" ఎస్. ఎన్. రావుగా నటించి పేరుపొందిన శివరావు సభాసదుల్ని ఎలామెప్పిస్తాడో వచ్చి చూడండి.

**సీత:**

ఎంత ప్రతిభావంతమైన నటియో అంత ప్రజ్ఞాశాలియైన నర్తకి, భరతనాట్యాన్ని, ఓరియంటల్ డ్యాన్సునూ కూడా అద్భుతంగా ప్రదర్శిస్తుంది. "పల్లెటూరిపిల్ల", "షావుకారు", "దాసి" మొదలైన చిత్రాల్లో చూచారు.

**టాంటాం శివరాం:**

టాంటాంగా ప్రసిద్ధికెక్కిన బ్రదర్ పేకేటి శివరాం – తన బృందంతో ప్రత్యేకంగా ఒక హాస్య ఏకాంకినని ప్రదర్శించి మరోసారి మళ్లీ అందరికీ బ్రదర్ అయిపోతాడు. చదువూ సంస్కారమూ ఉన్న టాంటాంలో ఎంత నాగరిక హాస్యం ఉందో చూడండి.

**మాధవపెద్ది సత్యం:**

శ్రావ్యమైన పాటలతో – ప్రేక్షక హృదయాన్ని రసమయం చెయ్యగల శక్తి–మాధవపెద్దికి ఎంత ఉన్నదో తెరమీదకాదు ప్రత్యక్షంగా చూడండి. ఆయన పాటల్ని – రకరకాల చిత్రాలలో మీరు వినేవున్నారు. శ్రావ్య గాయకుడు మాధవపెద్ది – క్రొత్త పాటలు, పాత పాటలుపాడి – క్రొత్త పాత కలయికతో మిమ్మల్ని తన్మయుల్ని చేస్తాడు.

**★ జయలక్ష్మి:**

అందం, చందం, ప్రజ్ఞ, నైపుణ్యం అన్నీ అమరిన క్రొత్త తార. ప్రత్యేక కళాకృషి చేసిన నర్తకి. కళాదర్శకుల దయాళ్‌శరణ్ శిష్యురాలు. మణిపురి, కథక్, ఓరియంటల్, భరత నాట్యాల్లో జయలక్ష్మి నాట్యం ముగ్ధుల్ని చేస్తుంది. ప్లేబేక్: పద్మ, (క్రొత్తగాయకి).

**పి. నాగేశ్వరరావు.**

మధురగాయకుడు, హాయిగాపాడి–ఎన్నోచిత్రాల్లో ప్రేక్షకుల చేత 'సెబాష్' అనిపించుకున్నాడు. శ్రావ్యంగానేకాక బావు కంగాకూడ పాడగలడు.

**రేట్లు:- రూ 10, 5, 3, 2, 1**

—— **1-4-53** నుండి టిక్కెట్లు దొరుకుచోట్లు ——

శ్రీ కస్తూరిదేవి విద్యాలయం — జమీన్‌రైతుఆఫీసు

**12-వ తేదిన కనకంట్రాపువారి ప్రత్యేక నాటకం**

Printed and Publishedby N.Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, [illegible] St. Nellore.